
# క్రిస్టినా

కె. రామలక్ష్మి



రాత్రి పడుకునేప్పటికే పన్నెండు గంటలు దాటిపోయింది. తల్లీ కొడుకుల సంభాషణ చాలా కుతూహలంగా వింటూ కూర్చుంది క్రిస్టినా. చాలా భాగం వారి మాటలు అర్థం కాకపోయినా - కొత్తగా వచ్చిన ఆవిడను మెప్పించడం కోసం 'మర్యాదగా ఉండదు - పోయిపడుకుంటే' అని కూర్చుంది క్రిస్టినా. నాజూకైన విగ్రహం క్రిస్టినాది. సన్నని నడుం చుట్టూ నైట్ గౌన్ బెల్టు బిగించిందేమో పిడికిట ఇమిడేటట్టుం దా నడుము. బాగా బ్రష్ చేసి వదిలిన జుట్టు లైటు కాంతిపడి రాగిలా మిలమిలమెరిసిపోతోంది. అడపాదడపా ఆమె ముఖంలోకి చూసి - నవ్వుతున్న భర్తకి బదులు చెప్పినట్టు - ఓ చిరునవ్వు చిందించిందేగాని - అది దేనికో ఆమెకే తెలియదు.

"పోయి పడుకోమనరా మన కబుర్లేమైనా అర్థం అవుతాయా, పెడతాయా! మనసులో తిట్టుకుంటుందేమో కూడా!" కాస్త సాగదీస్తూ అంటున్న తల్లికేసి చూసి - "పాపం చాలా మంచి పిల్లమ్మా. డాక్టరు - బాగా సంపాదిస్తోంది. అయినా గర్వం లేదు తెలుసా?" అని క్రిస్టినా కేసి తిరిగి "డార్లింగ్! వెళ్లి పడుకో. నేనూ వచ్చేస్తున్నా" అన్నాడు అతి ప్రేమగా.

"అబ్బో తెల్ల తోలు చూసి ఎంత ప్రేమో." మూతి మూడు తిప్పులు తిప్పింది తల్లి - కొడుకు మాట విని.

"నమస్తే. నేను వస్తాను" అంటూ లేచి నిలబడింది క్రిస్టినా. ఆమె కష్టపడి నేర్చుకున్న మాటలు 'సరిగా అన్నానా, లేదా?' అని భర్తకేసి గర్వంగా చూసింది.

రామం నవ్వి ఊరుకున్నాడు.

"గుడ్ నైట్ రాండి. మళ్లీ పొద్దునే డ్యూటీ" అంటూ తమ గదిలోకి వెళ్లి తలుపులు జేరవేసింది క్రిస్టినా.

"అబ్బ! ముళ్ల మీదున్నట్టుందిరా - అదిక్కడ ఉంటే - ఓ భాష రాదు, ఓ పాడు లేదు ఎలా పడ్డావురా దాని వల్లో?" కాస్త విసుగూ, ఇంకాస్త కోపమూ ధ్వనిస్తూ కొడుకుని అడిగారు.

"అలా అంటావేమిటమ్మా. దానివల్లే కదా ఇక్కడ ఉండగలుగుతున్నాను! నీకు అర్థం కాదు." విసుక్కున్నాడు. ఈ విసుగు, కోపం పోవాలంటే హాయిగా ఓ చల్లని బీరు తాగాలి. కాని అమ్మ ముందెలా తాగడం - అర్థం కాలేదు రామానికి.

"అదేమిటిరా? నిక్షేపంలాగా పరీక్షలు రాసి రెక్కలు కట్టుకుని వచ్చి వాలావు. దాని మూలంగా అంటావే?"

"నేను స్టూడెంట్‌గా వచ్చానా? చదువయ్యాక పెట్టే బేడా పట్టుకు చక్కా పోవాలి. కానీ ఈ దేశం మరిగిన ఏ విద్యార్థీ ఆ పని చేయలేడమ్మా. ఇక్కడంత సుఖం, అంత డబ్బు. అందుకే క్రిస్టినాని పెళ్లాడేశా! ఈ దేశం మనిషి. ఇవ్వ డామె భర్తగా నేనూ హాయిగా ఉండొచ్చు తెలిసిందా? ఇప్పుడు చెప్పు. అక్క ఇంకా కోపంగానే ఉందా పద్మని చేసుకోలేదని!" కాస్త నవ్వుతూ అడిగాడు. అతని మనస్సులో ఉం దో కోరిక -'పద్మ లాంటి భార్య ఉండి ఉంటే - ఈ దేశంలో ఎంత సుఖం!? ఈ అమెరికను అమ్మాయిలు లాభం లేదు. మన వాళ్లలాగా మొగుణ్ణి గౌరవిస్తారా పెడతారా?' అని ఎన్నోసార్లు అనుకున్నాడు.

"దానికేంరా. అది ఇంకా నీ కోసం చూస్తోంది. అదేదో వచ్చేసిందిగా. దీన్ని వదుల్చుకుని లక్షణంగా పద్మని చేసుకోరా. సుఖపడతావు." మనసులో మాట బయటపెట్టింది.

నిట్టూర్చాడు రామం - "అప్పుడే లాభం లేదమ్మా. నా కింకా మంచి ఉద్యోగం రావడంలేదు!"

"అదేం కర్మరా? దాని కో ఉద్యోగం ఉంది. నీకు లేదా?" నమ్మలేనట్టుగా అడిగారు. "నువ్వు 'వూ' అను. నేను నీ కో చక్కని డాక్టరు పిల్లని చూస్తాను. మన వాళ్లు డాక్టరయినా, మినిస్టరయినా - చచ్చినట్టు పెళ్లాల్లాగా పడి ఉంటారు! సంపాదిస్తారు! చాకిరీ చేస్తారు... ఇదేం బాగాలేదురా, రామం!"

నిట్టూరుస్తూ కుర్చీలో జేరబడ్డారు ఆవిడ.

రామం క్రిస్టినా నెలా చేసుకున్నదీ వివరంగా చెపుతున్నాడు. "పిహెచ్‌డి. చేస్తూ నానా రకాల ఇబ్బందులూ పడుతున్న రోజుల్లో క్రిస్టినా నన్ను ఆదుకుందమ్మా. కొద్ది పరిచయంతోనే నా అవసరాలన్నీ తీర్చడానికి ముందుకొచ్చిం దమ్మా!"

"ఏముందిరా దాన్లో? ఈ దేశంలో పిల్లలకి తనా, పరా భేదాల్లేవు. ఎవడితో పడితే వాడితో తిరుగుతారు. వదిలేస్తారు అంటూ పద్మ చెప్పిందిలే. అయినా మగాడివి నీ కెందుకు - దానికి లేని బాధ! హాయిగా నా మాట విను. నీకు, దానికి పిల్లలు పుడితే - ఎలా ఉంటారో ఊహించుకోలేవా? గాజు గుడ్లు, పీచు జుట్టూ - రామ! రామ! ఊహించుకుందుకే భయంగా ఉందిరా రామం..."' నిట్టూర్చింది.

క్రిస్టినాకి తెలివి వచ్చి పక్కన చూసింది - ఇంకా భర్త వచ్చి పడుకోలేదని గ్రహించింది. లేచి తలుపు దగ్గరికి వచ్చి తెరవబోతూ - తన పేరు వినిపించి ఆగిపోయింది. "ఇంత రాత్రివేళ ఇంకా తల్లీ, కొడుకూ నన్ను గురించే మాట్లాడుకుంటున్నారు! ఏముంది అంత మాట్లాడుకుందుకు?" వింతపడుతూ అలాగే నిలబడిపోయింది క్రిస్టినా. "నా గురించి నేరాలు చెపుతున్నాడా? ఏం మాట్లాడుకుంటున్నారన్న" ఊహ క్రిస్టినా మనస్సుకి ముల్లులాగా గుచ్చుకుంది.

మూడేళ్లు దాటి పోయింది పెళ్లయి. అతనికి మంచి ఉద్యోగం వచ్చాక చూద్దాం అనుకుని పిల్లల సంగతి ఆలోచించడం మానేసింది. తల్లిదండ్రుల గురించి, ఇండియాలో దారుణమైన తన జీవితం గురించీ ఎన్ని చెప్పాడు? "ఒక్క సరదా తీర్చలేదు. ఎప్పుడూ ఒక్కటే మాట - డబ్బు లేదు! డబ్బు లేదు! డార్లింగ్! నే ఛస్తే ఇండియా వెళ్లను. నాకు మా అమ్మ అంటే అసహ్యం. ఒక్క దానికీ - ప్రోత్సహించడం లేదు" అంటూండేవాడు. అతన్ని ఎన్నోసార్లు వారించింది - అయిన వాళ్లతో చిరకాల వైరం పొరపాటని. "మా అమ్మని చూడు. సీనియర్ సిటిజెన్స్ హోమ్‌లో ఉంది. నేను వారం వారం చూసి రావడం లేదా! తల్లిదండ్రులు మనని భుజాల దాకా ఎత్తగలరు. ఆకాశానికి ఎత్తలేరు కదా. మీ మదర్‌కి ఉత్తరం రాయి" ఎన్నోసార్లు హెచ్చరించింది.... దాని ఫలితంగానే రామం టిక్కెట్టు పంపాడు - తల్లి రావడానికి.

"అబ్బ! ఆమె రావడానికి ముందు ఎంత కష్టపడ్డాను!" అనుకుంది క్రిస్టినా. ఇల్లంతా తెగ శుభ్రం చేసింది. కూరగాయల వంటకాలు కొత్తవి నేర్చుకుంది. హాస్పిటల్‌లో స్నేహితుల దగ్గర ఎన్నో కొత్త మాటలు - "రండి, కూర్చోండి, బాగుందా, ఇంకా కావాలా..." ఇలా ఎన్నో కష్టపడి నేర్చుకుంది. అత్తగారి దగ్గర చిన్నతనం పడకుండా ఉండడానికని... ఇప్పుడు ... ఇద్దరూ కలిసి తన నెందు కిలా పై దానిగా అంచనా కడుతున్నారు. అర్థం కాలేదు. క్రిస్టినాకి కాని, మనసు మటుకు చాలా నొచ్చుకుంది.

"సర్లే అమ్మా! ఓపిక పట్టు. రేపొద్దుటే అదేలాగా డ్యూటీకి వెళ్లిపోవాలి. చక్కగా వడియాలూ, అప్పడాలూ అన్నీ వేయించి డబ్బాలో మూతపెట్టు. కుదిరితే - రెండు, మూడు పచ్చళ్లు కూడా చెయ్ - నోరు చచ్చిపోయింది. ఉడకేసిన వంటలు తినీతినీ!" అంటున్న కొడుకుకేసి జాలిగా చూసిం దా తల్లి.

"నా మాట విను - పద్మని చేసుకో! దానికి హిందీ అర్థం అవుతుందా, పాడా! పనికి సాయానికొచ్చిందని చెప్పు... ఈలోగా ఉద్యోగం రాదా ఏమిటి?"

"నాలుగేళ్లయి సరిగా రానిది అలా వచ్చేస్తుందా నీ పిచ్చిగాని."

"ఏమో పద్మ వచ్చిన వేళా విశేషం. వచ్చినా రావచ్చురా! ఆలోచించు. నే నింక నడుం వాలుస్తా. పడుకో" అని కొడుక్కు చెప్పింది.

చేతి గడియారం చూసుకున్నాడు రామం. మూడు గంటలు కావస్తోంది... గది తలుపు తీసుకుని లోపలికి వెళ్లి తలుపులు మూశాడు.

అతని రాక గమనించినా క్రిస్టినా కదలక పడుకుంది.

"థాంక్ గాడ్! నిద్రపోతోంది. లేకుంటే ఇంతసేపూ ఏం మాట్లాడారు? అంటూ బోరెత్తించేది" అనుకుని హాయిగా నిద్ర కొరిగాడు రామం.

క్రిస్టినా పడుకుని ఉందన్న మాటేగాని ఆమె మనసు పూర్తిగా మేలుకొనే ఉంది... రేపు తీసుకు వెళ్లి తన తల్లికి అత్తగారిని పరిచయం చేద్దామనుకున్న ఊహని వాయిదా వేసింది!

★ ★ ★ ★

ఇంకో వారం గడిచింది. తల్లిని తీసుకెళ్లి జె. ఎఫ్. కె. లో విమానం ఎక్కించి

## ఒంటరిని కానే కాను



ఏదో ఒక శుభ ముహూర్తాన
ఈ లోకంలోకి ఊడిపడ్డా
ఏదో ఒక శుభ ముహూర్తాన
ఈ పవిత్ర భూమిపై పడ్డా
అయినా నే నొంటరిని కాను
అనంతం నుండి వచ్చినవాణ్ణి
తిరిగి ఎగిరి చేప చెరువున పడ్డట్లుగా
పరుగున పోయిన ఆవు పదుపును కలిసినట్లుగా
బిందువు లన్నీ కలిసిపోయి సింధువు చేరినట్లుగా
మనసంతా నిలిపి పని చేస్తూ మాధవుణ్ణి చేరగలను.

అంతవరకు విశ్రాంతి లేకుండా
అశేష ప్రజలో ఒకణ్ణిగా
పరమ పురుషుని రూపమైన
ప్రజలను నిత్యం సేవిస్తూ
అనంతాన్ని చేరగలను
అందులోని అణువును కాను
అణువులో నిబిడమై యున్న
అనంత శక్తిని నేను
క్షీరాబ్ధి నుండి చెదరిన
చిన్ని పాల నురగను కాను
పాలలోని తీపిని నేను.
అఖండ జ్యోతి నుండి వచ్చిన
అల్పాల్ప రేణువును కాను
అంతులేని వేడిని నేను
అనంత ప్రభంజనంలోని
అల్పాల్ప శ్వాసను కాను
అందు ప్రాణశక్తిని నేను
అనంత అంతరాళంలోని
అల్పాల్ప శబ్దాన్ని కాను
అంతటా వ్యాపించగలను
అనంతం నుండి వచ్చిన వాణ్ణి
అయినా ఒంటరిని కానేకాను
అలస్యంగానైనా ఎప్పటికైనా
అనంతం చేరగలవాణ్ణి.

చిట్టా దామోదరశాస్త్రి




వర్షాభావ ప్రకటన ముగియక ముందే
కార్మబ్బులు కమ్ముకున్నంత అసంబద్ధంగా ఉంటుంది జీవితం...
విధి గీసిన గీతలు ఇరుకిరుకు రోడ్లైన చోట
ఛిద్రమయ్యే స్వప్నాలు రహదారి నిండా నెత్తుటి రంగవల్లు లౌతాయి.
తెగిన వయొలిన్ తీగలు
ప్రవాహ రాగాన్ని వెనక్కు తీసుకునే వృథా యత్నంలో అవశ్రుతు లౌతాయి.
ప్రవాహం ప్రవాహమంతా ఇంకిపోయి
విషాద ప్రెచ్ఛులా అట్ట కడ్తుంది.
తెర దించేసుకున్న జీవితాల అనంత శోకాన్ని
నిర్యాణ వార్త లేం ప్రకటించవు.
అనివార్యంగా పడే అడుగులు
అరటి తొక్క మీద కా లేసినట్లు హఠాత్తుగా త్వరిత మౌతాయి.
ఆవలించలేని కళ్లు ఇక ఏ దృశ్యాన్నీ గుట కేయలేవు.
బ్రతుకు పొలిమేర్ల వరకూ విస్తరించే
అంతిమ ప్రయాణాన్ని నీ మిస్టిక్ హస్తాలేం నిరోధించగలవ్... !

డోపిర్ని భద్రంగా సొరుగులో వేసి తాళం వేయాలనే ఉంటుంది.
గుండె తబలా మోగించే చేతుల్ని ఏడేడు సంద్రాల కావల
పాతాళ బిలంలో దాయాలనే ఉంటుంది.
కానీ చిత్రంగా
అన్ని ఆశలమీదా అతను నలువు నిశానీ ముద్ర లేస్తూ-
శిథిలాక్షర వీలునామా రాస్తూ-

నరేష్ నున్నా

వచ్చాడు రామం. అతని కాళ్లకు కట్టిన బరువులు తీసేసినంత హాయిగా ఉంది. 'అబ్బ!... మళ్లీ ఇంకో ఐదేళ్ల దాకా ఈ తల్లి పోరు ఉండదు'' అనుకుంటూ అమితోత్సాహంతో ఇంట్లో వచ్చిపడ్డాడు...

డిన్నర్ సిద్ధం చేస్తున్న క్రిస్టినాని అమాంతం వెనుక నుంచే కౌగిలించుకుంటూ ''ఫ్రీడమ్, ఫ్రీడమ్'' అన్నాడు.

''ఎవరికి? ఎవరి నుంచి?'' నవ్వుతూనే అడిగింది క్రిస్టినా.

''మనకే! కమాన్ డార్లింగ్! మనం సెలిబ్రేట్ చేద్దాం'' అంటూ ఫ్రిజ్ కేసి నడుస్తున్న అతన్ని చూస్తూ నిలబడింది క్రిస్టినా. ''మీ అమ్మగా రేమన్నారు?'' అడిగింది.

''నువ్వు అద్భుతంగా నటించావు. అమ్మ ఓహో అని ఆనందపడిపోయింది తెలుసా? నీలాంటి కోడలు రావడం అదృష్టం అంది. వంట కూడా బాగా నేర్చుకున్నావంది. అస్సలు నీకు చీర కట్టేస్తే - మా ఇండియన్ అమ్మాయివే అంది...'' గబగబా మాట్లాడేస్తూ చిన్న బల్ల మీద సీసా, గ్లాసులూ పెట్టి ఫ్రిజ్ టాప్ మీది నుం చే రబ్బర్ మైడ్ డబ్బా తీశాడు - కుతూహలంగా అతని చేష్టల్ని పరిశీలిస్తోంది క్రిస్టినా.

''రాండీ, నిజంగా నన్ను నువ్వు ప్రేమిస్తున్నావా?''

పక్కనే బాంబు పడ్డట్టు ఉలిక్కిపడ్డాడు రామం.

''అదేం ప్రశ్న డార్లింగ్? అనుమానమెందుకు?'' అడిగాడు.

''ఏం లేదు. తెలిసిన వాళ్లు మాట్లాడరు, మాట్లాడిన వాళ్లకి తెలియదు అన్న సూక్తి ఎప్పుడేనా విన్నారా రాండీ! అంతగా మాట్లాడేస్తున్నావు?'' నవ్వుతూ వచ్చి కుర్చీలో కూర్చుంది క్రిస్టినా.

క్షణంలో నగంసేపు మౌనంగా ఉండిపోయాడు రామం. ''అమ్మ! ఇదెంత గట్టిది-'' అనుకున్నాడో ఏమో... పైకి తేలికగా నవ్వేస్తూ ... ''సిల్లీ మాట్లాడినంత మాత్రాన!'' అంటూ రబ్బర్ మైడ్ డబ్బా మూత తెరిచాడు. పెరుగు, మిరపకాయలు, బూడిద గుమ్మడి కాయ వడియాలు, అప్పడాలు - అతనికి నోరూరి పోతోంది.

క్రిస్టినా ముందుకి తోస్తూ - ''రుచి చూడు... అమ్మ అన్నీ వేయించి పెట్టింది - బాగుంటాయి'' అన్నాడు త నో వడియం కొరుక్కుంటూ - ఏదో చెప్పాలని.

''మా అమ్మ నన్ను బాగా చూడలేదు... కానీ నే నెలా - ఆమెని తక్కువగా చూస్తాను! చెప్పు. నాకు మంచి ఉద్యోగం వచ్చాక అమ్మని ఇక్కడికి తీసుకు వస్తా... హాయిగా ఇలా అన్నీ చేసి పెడుతూ ఉంటుంది!'' ఉత్సాహంగా అన్నాడు రామం.

ఎంత సన్నిహిత సంబంధాలలోనైనా కాలం జరగను... జరగను... చిన్న చిన్న కోపతాపాలే కాదు పెద్ద పెద్ద నమ్మకాలు కూడా ఏర్పడడం సహజమే కాబోలు - అనుకుంది క్రిస్టినా... ''ఇండియన్'' భర్తలు విశ్వాస పాత్రులనా, అమెరికన్‌లలాగా భార్యల్ని గబాలున వదిలేయరనీ - బంధం శాశ్వతంగా వాళ్లు భావిస్తారనీ అనుకునేది - ఇండియా నుంచి వచ్చిన ఆడ డాక్టర్ల జీవితాలు చూసి... వారిలోనూ ఎంతటి అసంతృప్తి నిండి ఉండడానికి - అవకాశం ఉందో గ్రహించిన క్రిస్టినాకి రాండీ కొత్తగా కనిపించా డా క్షణంలో.

''అదేమిటి - అలా చూస్తున్నావు? డు ఐ లుక్ ఫన్నీ?'' అప్పటికే రెండు రౌండ్లు లాగించేసిన రామం - గట్టిగా అడిగాడు.

''కాలంతో పాటు బంధాలు గట్టిపడకపోవచ్చు. బీటలు వారి - ఏ క్షణాన్నైనా కూలిపోవచ్చు... భార్యా భర్తల సంబంధం మటుకు మానవ సంబంధాల కతీతంగా ఎందుకుంటుం దనుకోవాలి?'' తనని తనే ప్రశ్నించుకుంటోంది క్రిస్టినా!

''హెల్! క్రిస్టీ ఆన్సర్ మీ!'' అరిచాడు రామం.

క్రిస్టినా బదులుగా - చిరు నవ్వు నవ్వింది.

ఆ నవ్వు అతన్ని మరీ రెచ్చగొట్టింది. ''ఎంత ధైర్యం? భర్త దేవుడితో సమానం అని ఆరాధించే భార్యల దేశపు వాడిని. ఓ ఎర్ర తోలు... ఇలా నిర్లక్ష్యం చేస్తుందా? తనకి ఉద్యోగం సరిగ్గాలేదనే? రాయయినా, రప్పయినా మొగుడు మొగుడే అని దీని కెలా చెప్పాలి?'' తూలిపోతూ లేచాడు రామం.

''రాండీ... భాష రాకపోవచ్చు. మీ సంప్రదాయం నాకు తెలియకపోవచ్చు. కానీ మీరు మాట్లాడుకున్నవి అర్థం ఎందుకు కాదూ? మూర్ఖుడా! మనిషికి ముఖం ఎందుకుంది? మనసులో నీ ఊహాలు అద్దంపట్టడానికేనని మరిచిపోయావా?

''గుడ్! వెళ్లి పడుకో. నిషా తగ్గాక ఆలోచించి రేపు ఉదయం - నీ కేమైనా పౌరుషం ఉంటే నాకు కనిపించకు.'' లేచి గదిలోకి పోబోతూ గుమ్మంలో ఆగింది క్రిస్టినా.

''నాకు తెలుసు. ఆడదంటే ఎక్కడైనా ఇంతే! మీ దక్కడ కాల్చి చంపుతారని విన్నా. ఇక్కడ బాటర్డ్ ఉమెన్. అంతే!'' దబాలున తలుపు వేసేసుకుంది క్రిస్టినా.

నిషా దిగిపోయింది రామానికి. ''భాషన్నా రాదనుకుంటే - ఎంత పొరపాటు జరిగిపోయిందీ?'' అని తల మొత్తుకున్నాడు. 'కొంపతీసి గ్రీన్ కార్డు కోసం పెళ్లాడానని ఇమిగ్రేషన్ వాళ్లకి రాసిపడేయదు కదా?' అన్న ఊహ బుర్రలోకి రాగానే కాళ్లలో వణుకు పట్టుకుంది రామానికి. ●